తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
శనివారం
06 సెప్టెంబర్ 2025
పేజీలు : 12
Follow :





# జై జై గణేశా.. బై బై గణేశా..

## గంగ చెంతకు చేరిన గణనాథులు

**నారాయణపేట సెప్టెంబర్ 5 (జనం సాక్షి):**
నారాయణపేట మండలం, సింగారం గ్రామంలో తోమ్మిది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో నిత్య పూజల అనంతరం గణనాథులకు వీడ్కోలు పలికారు. గురువారం అర్ధరాత్రి నుంచి శుక్రవారం సాయంత్రం వరకు గణేష్ నిమజ్జనోత్సవ శోభయాత్ర సాగింది. దారి పొడవునా మహిళలు, యువకులు చిన్న పెద్ద తేడా లేకుండా నృత్యాలతో శోభయాత్ర కన్నుల పండువగా ముందుకు సాగింది. శుక్రవారం ఉదయం గ్రామ పెద్దల సమక్షంలో అయా గణేష్ మంటపాల గణేష్ లడ్డులను వేలంపాట నిర్వహించారు. పలువురు భక్తులు అయా వినాయక మంటపాల లడ్డూలను వేలం పాటలో పోటిపడి దక్కించుకున్నారు. యానగుంది బీరప్ప లడ్డూను 51 వేలకు యానగుంది నర్సప్ప, వీరనాగమ్మ మందిర్ లడ్డూను 40 వేలకు బ్యాగరి నరేష్, ఏపిజే అబ్దుల్ కలామ్ లడ్డూను 27 వేలకు లక్ష్మీపూర్ కొండప్ప, హనుమాన్ మందిర్ లడ్డూను 25 వేలకు పాపనోళ్ల ఆశోక్ దక్కించుకున్నారు. మిగిలిన అయా వినాయక మంటపాల లడ్డూలను భక్తులు పోటిపడి దక్కించుకున్నారు. నిర్వాహకులు లడ్డులను దక్కించుకున్న వారిని ఘనంగా సన్మానించి వారికి లడ్డులను అందజేశారు. భవానీ మాత, రామలింగేశ్వర స్వామి, పోచమ్మ మంటపాల వినాయకులను పాత ఆచారలను కొనసాగిస్తూ భక్తిశ్రద్దలతో భజనలు చేస్తు ఇక సెలవంటూ వీడ్కోలు పలుకుతూ సింగారం వాగులో సంప్రదాయ పద్ధతిలో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేశారు.

**శోభయమానంగా గణేష్ నిమజ్జనం**

**సంగారెడ్డి, సెప్టెంబర్ 05( జనం సాక్షి)**
సంగారెడ్డి మండలం అంగడి పేట్ గ్రామంలో శ్రీరామ్ యూత్ వారు ఏర్పాటు చేసిన గణపతి ని శోభయ మానంగా ఊరేగింపు గా వెల్లి నిమజ్జనం చేశారు. దారిపోడువునా భజనలు, కోలాటలు, వృత్యా లతో మారుమ్రోగింది. అంతకు ముందు వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్యహించి ప్రతేకంగా అలంకరించిన శకటం పై ఊరేగించారు. ఈ కార్యక్రమం లో శ్రీరామ్ యూత్ నాయకులు శివ శంకర్, శ్రీనివాస్





గౌడ్
,కార్తీక్, మైపాల్ ,అనిల్, శశిధర్ గౌడ్, మహేష్, పవన్, పరమేశ్వర్ గౌడ్, లక్ష్మణ్, లడ్డు ,కార్తీక్, బన్నీ, ఆకాష్, స్వామి పాల్గొన్నారు.

**గణేష్ శోభయాత్రలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్**

**మక్తల్, సెప్టెంబర్ 05 (జనంసాక్షి)** : ఉట్కూరు మండల కేంద్రంలో గణేష్ నిమజ్జన శోభాయాత్రలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ పాల్గొని, బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఉట్కూరు మండల కేంద్రంలో గణేష్ శోబయాత్రను డిఎస్పి లు లింగయ్య, మహేష్ లు, మక్తల్ సీఐ రాంలాల్ ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరుగుతున్నందున చెరువు దగ్గర అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ అధికారులకు సూచించారు. ఉట్కూరులో దాదాపు గణేష్ నిమజ్జన శోభాయాత్ర ముసినందుకు పోలీస్ శాఖ తరపున ప్రజలను ఉత్సవ కమిటీ సమితి సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. *మిగతా 9లో..*



మిలాద్ -ఉన్ - నబీ వేడుకల్లో శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి




# భక్తి శ్రద్ధలతో మిలద్ ఉన్ నబీ

**వనపర్తి బ్యూరో సెప్టెంబర్ 5 జనంసాక్షి**
మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు సందర్భంగా జరుపుకునే మిలాద్– ఉన్ – నబీ వేడుకల్లో శుక్రవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పాల్గొన్నారు. వనపర్తి పట్టణం గాంధీ చౌక్ లో గల మహమ్మదీయ మజీదులో ఏర్పాటు చేసిన వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భం గా మత పెద్దలు మిలాద్ – ఉన్ – నబీ ప్రత్యేకతను వివరిం చారు. మహమ్మద్ ప్రవక్త 1500 జయంతినే తో గొప్పగా జరుపుకుంటామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చీర్ల చందర్, వనపర్తి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, సమన్వయకర్త లక్కాకుల సతీష్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పాకనటి కృష్ణయ్య వనపర్తి మార్కెట్ డైరెక్టర్ లతీఫ్, ముస్లిం నాయకులు రఫిక్,మన్సూర్ ,ఇర్ఫాన్,అస్లాం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకే కాక తోటి ఉపాధ్యాయులకు ప్రేరణ కావాలి

## కలెక్టర్ సిక్త పట్నాయక్

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి)**
ఉత్తమ ఉపాధ్యాయులు విద్యార్థులకే కాక తోటి ఉపాధ్యాయులకు ప్రేరణ కావాలని జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ అన్నారు .జిల్లా కేంద్రంలో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్ర మానికి జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ ముఖ్య అతి ధిగా హాజరై, అంకితభావంతో బోధనలో ప్రతిభ కనబరిచిన 51 మంది ఉత్తమ ఉపాధ్యా యులను సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధ్యా యులు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే శిల్పులు, వారు పాఠ్యాంశాల బోధనకే పరిమితం కాకుండా, పిల్లల్లో క్రమశిక్షణ, నైతిక విలువలు, సమాజానికి ఉపయోగపడే గుణాలు నాటుతున్నారు. ఈ రోజు సత్కరించబడిన ఉపా ధ్యాయులు కేవలం విద్యార్థు లకు మాత్రమే కాకుండా,తోటి ఉపాధ్యాయులకు ఆదర్శం గా ప్రేరణ ఇవ్వాలనిఅన్నారు. ఇటీవలి పదవ తరగతి ఫలితాల్లో జిల్లా మెరుగైన స్థానం సాధించిందనీ. ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ అమలులో జిల్లా జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందిందన్నారు. కలెక్టర్ ప్రత్యేకంగా రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపా ధ్యాయ అవార్డు గ్రహీత నరసింహను ప్రస్తా విస్తూ జిల్లాకు



ఇలాంటి గౌరవం తెచ్చిన ఉపాధ్యాయులు మిగతా వారికి ఆదర్శంగా నిలుస్తారనీ ప్రశంసించారు. ఈ సందర్భంగా ఎస్‌సిఈఆర్‌టి గుర్తించిన ఎనిమిది బెస్ట్ ప్రాక్టీస్ పాఠశాలలకు, మంచి పుస్తకం వారి సౌజన్యంతో ఆలోకి ఫౌండేషన్ నుండి పది వేల రూపాయల విలువైన గిఫ్ట్–ఏ–లైబ్రరీని అందించారు. విద్యా రంగం వేగంగా మారి పోతోందని డిజిటల్ లెర్నింగ్, ప్రాజెక్ట్ ఆధారిత బోధన పద్ధ తులు, సృజనాత్మక తరగతి గది కార్యక్రమాలు ఉపాధ్యా యులు తప్పనిసరిగా అమ లు చేయాల న్నారు. ప్రభు త్వంచే అందిస్తున్న వనరు లను సద్వినియోగం చేస్తే జిల్లాలో విద్యా ప్రమాణాలు

## నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో

# వినాయక విగ్రహానికి పూజలు

## - పాల్గొన్న జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి

**మహబూబ్ నగర్ బ్యూరో ఆగష్టు 05(జనం సాక్షి):**
జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహానికి జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏనుగు నర్సింహ రెడ్డిలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జన కార్యక్రమం ప్రారంభించారు. పూజలు నిర్వహించిన ప్రసాదం, లడ్డును వారికి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టర్ కార్యాలయంలో గత 21 సంవత్సరాల నుంచి నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో వినాయక చవితి జరుపుకోవడం, ప్రతిఏటా అన్నదానం చేసి తొమ్మిది రోజులు పూజలు జరిపించి వినాయకుడిని నిమర్జనం చేయడం సంతోషకరమని తెలిపారు. ఈ





కార్యక్రమంలో నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఏ నరేందర్,ఉద్యోగులు రాజశేఖర్, చంద్రయ్య, మల్లేష్ భాస్కర్, మహేష్ శ్రీను నరసింహ, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



## అప్తమిత్రుని కుటుంబానికి అండగా ఉంటాం

**- ఆదర్శ యువజన సంఘం నాయకులు**

**ఖిల్లా ఘనపురం, సెప్టంబర్ 5 (జనం సాక్షి) :**
ఖిల్లా ఘనపురం మండల కేంద్రనికి చెందిన క్యామ భాను ప్రకాష్ మంగళ వారం ఉదయం హైదరాబాద్‌లో ఆక్సిడెంట్ అయి చనిపోవడం జరిగింది విషయం తెలుసుకున్న ఆదర్శ యూవజన సంఘం సభ్యులు భాను ప్రకాష్ ఇంటికి వెళ్లి తండ్రి క్యామ శేఖర్‌ను పరామర్శించి రూ.20 వేలు ఆర్థిక సహాయం చేశారు. భవిషత్తులో తమ మిత్రుని కుటుంబానికి అండగా ఉంటామని భరోసాని ఇచ్చారు. భానును కోల్పోవడం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు సాయినాథ్, రాజు, శ్రీనివాసులు, గోపాల్, అంజి, మోహన్, మహేష్ తదితరులు ఉన్నారు.

## యూరియా కోసం రైతులకు తప్పని తిప్పలు




**ఉర్కొండ సెప్టెంబర్ 5 (జనం సాక్షి) :** మండల కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం ఎదుట యూరియా కోసం రైతులు శుక్ర వారం రోజు బారులు తీరారు. యూరియా కోసం రైతులు ఉదయం 6 గంటల నుంచి క్యూ లైన్ లో నిలబడి ఎరువుల కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. పొలంలో పంటకు సస్యరక్షణ చేస్తూ శ్రమించాల్సిన రైతన్న యూరియా కోసం కష్టపడుతున్నారు. పొలం పనుల్లో తీరిక లేకుండా గడపాల్సిన రైతులు క్యూ లైన్‌లో నిలబడి బేజారు అవుతు న్నారు. అదేవిధంగా గతంలో ఎన్నడూ ఇలాంటి పరిస్థితి చూడలేదని, ప్రస్తుతం ఎరువులు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్ని గంటలు లైన్‌లో నిలబడిన కూడా సరి పడిన యూరియా లేదని, చాలా మందికి అసలు యూరియా బస్తాలే దొరకడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ని ఎకరాలు ఉన్న కూడా రెండు బస్తాలకు మించి ఎక్కువ యూరియా దొరకడం లేదని ఆరోపించారు. కావున ప్రభుత్వం వీటిపై స్పందించి యూరియా సమస్య తీర్చాలని రైతులు కోరారు.

## ఫుడ్ కోర్టును ప్రారంభించిన ఎమ్మెల్యే

**వనపర్తి బ్యూరో సెప్టెంబర్ 5 జనంసాక్షి**
వనపర్తి పట్టణం పొట్టి శ్రీరాములు చౌరస్తాలో నరసింహ యాదవ్, రమేష్ యాదవ్ లు ఏర్పాటు చేసిన మనీ ఫుడ్ కోర్టును ప్రారంభించారు.దిన దిన అభివృద్ధి చెందుతున్న వనపర్తి పట్టణంలో ఇలాంటి వ్యాపార సముదాయాలు నెలకొల్పడం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఫుడ్ కోర్ట్ ను ఏర్పాటు చేసుకున్న నరసింహ యాదవ్, రమేష్ యాదవ్ లను అభినందించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చీర్ల చందర్, వనపర్తి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, సమన్వయకర్త లక్కాకుల సతీష్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పాకనటి కృష్ణయ్య అన్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మహబూబ్ నగర్ ప్రతిష్టను పెంపొందించాలి

**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

**మహబూబ్ నగర్ సెప్టంబర్ 5 (జనం సాక్షి) :**
మహబూబ్ నగర్ ప్రతిష్టను పెంపొందించే విధంగా నూతన కమిటీ సభ్యులు కృషి చేయాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ది మహబూబ్ నగర్ గ్రేన్స్, సీడ్స్ మర్చంట్స్ అసోసియేషన్స్ నూతన కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకార మహోత్సవం శ్రీ లక్ష్మి నరసింహస్వామి కళ్యాణ మండపంలో వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై నూతన కమిటీ సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కమిటీ వారు నూతన కమిటీ సభ్యులకు సూచనలు సలహాలు ఇస్తూ, పాత , కొత్త కలయికతో సమన్వయంతో కలిసి "ది మహబూబ్ నగర్ గ్రేన్స్, సీడ్స్ మర్చంట్స్ అసోసియేషన్స్" అభివృద్ధికి కలిసి పనిచేయాలని సూచించారు. మున్సిపాలిటీగా ఉన్న మహబూబ్ నగర్



ఇప్పుడు మున్సిపల్ కార్పొ రేషన్‌గా రూపాంతరం చెందింది కాబట్టి రానున్న రోజుల్లో మన మహబూబ్ నగర్ వ్యాపార రంగంలో అగ్రస్థానంలో ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్‌పి వెంకటేష్, మాజీ మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ సుందరీకరణ కమిటీ చైర్మన్ పోల శ్రీనివాస్, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేందర్, గుబ్బ అశోక్ కుమార్ రగిరి తిరుపతయ్య, బద్దం వినోద్ కుమార్ ,సతీష్ కుమార్, సూది రాము తదితరులు పాల్గొన్నారు.





## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

**మహబూబ్ నగర్ బ్యూరో ఆగష్టు 05 (జనం సాక్షి):**
క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా క్రీడా మైదానంలోని ఇండోర్ స్టేడియంలో యోనెక్స్ సన్ రైస్ 11 వ తెలంగాణ రాష్ట్ర సబ్ జూనియర్ బ్యాట్మెంటన్ ఛాంపియన్షిప్ పోటీలను ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు శరీర దారుఢ్యంతోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, పాఠశాల స్థాయి నుంచే వారికి ఇష్టమైన క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాల న్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవ చ్చునని, క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరూ గెలుపు ఓటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. క్రీడల్లో ముందుకు సాగాల ంటే కావాల్సింది సాధననే ముఖ్యమని చెప్పా రు మన మహబూబ్ నగర్‌ను ఎడ్యుకేషనల్ హబ్ తో పాటుగా క్రీడా హబ్‌గా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని చెప్పారు. ఒలింపిక్ క్రీడలలో మన రాష్ట్రం నుంచి అత్యధిక సంఖ్యలో క్రీడా కారులను పరిచయం చేయాలని, వారు దేశానికి పతకాలు తీసుకురావాలని ముఖ్య మంత్రి ఆకాంక్షిస్తున్నారని, అందుకే సిఎం కప్ లాంటి కార్యక్రమాలు చేపట్టి విద్యార్థుల లో దాగిన నైపుణ్యాన్ని వెలికితీసే ప్రయత్నం చేశారన్నారు. వారి ఆశయాలకు అనుగుణం గా వచ్చే ఒలింపిక్ క్రీడలలో మన రాష్ట్రం నుంచే కాకుండా మన జిల్లా నుంచి కూడా క్రీడాకారులు తమ ప్రతిభను చాటాలన్నారు. ప్రభుత్వం జిల్లాలో మౌలిక వసతుల కల్పన కోసం, క్రీడాకారుల సదుపాయాల కోసం 11.5 కోట్ల రూపాయలను మంజూరు చేసిందన్నారు. క్రీడాకారులకు కావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు ఎన్‌పి వెంకటేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రి, హెడివస్ మెంబెర్ బెజగం రాఘవేందర్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు ఖాజా పాషా, అంజద్, రాషెద్ ఖాన్, నిర్వాహకులు రాజినికాంత్, రవి పాల్గొన్నారు.

## బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే

**వనపర్తి బ్యూరో సెప్టెంబర్ 5 జనంసాక్షి**
గురువారం మధ్య రాత్రి 1 గంట సమయంలో పెబ్బేరు మండలం సుచి రెస్టారెంట్, సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వనపర్తి మండలం నాచహల్లి గ్రామానికి చెందిన శివశంకర్, సాయి, అక్కడికక్కడే మృతిచెందగా ఎనిమిది మందికి గాయాలయ్యాయి. శనివారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి వనపర్తి జిల్లా ఆస్పత్రిలో మృతిచెందిన బాధిత కుటుంబాలను పరామర్శించారు. ప్రమాదానికి కారణాలను అడిగి తెలుసుకున్నారు. వినాయక నిమజ్జన సందర్భంగా నాచహల్లి గ్రామ యువకులు వినాయకుడిని బీచుపల్లి వద్ద కృష్ణా నదిలో నిమజ్జనం చేసి వస్తున్న సందర్భంలో పెబ్బేరు మండలం సుచిదాబ వద్ద వేగంగా వస్తున్న డీసీఎం వాహనం ఢీకొనడంతో ఇద్దరు యువకులు అక్కడికక్కడ మృతి చెందగా మరో ఎనిమిది మంది గాయపడ్డారని బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. మరొకరి



పరిస్థితి విషమంగా ఉందని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు వారు వివరించారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే మృతుల కుటుంబాలకు ప్రభుత్వపరమైన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ పరామ ర్శలో వనపర్తి మండల మాజీ ఎంపీపీలు కిచ్చారెడ్డి,శంకర్ నాయక్, వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, పట్టణ ప్రముఖ వైద్యుడు పగిడాల శ్రీనివాస్, పట్టణ మాజీ కౌన్సిలర్ బ్రహ్మం చారి,ఉమల్ల రాములు, తదితరులు ఉన్నారు.

## జర్నలిస్టుల భవనం నిర్మాణానికి పూర్తి సహకారం

**వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

**వనపర్తి బ్యూరో సెప్టెంబర్5 జనంసాక్షి**
వనపర్తి మున్సిపాలిటీ నాగవరం శివారులో ప్రభుత్వం కేటాయించిన స్థలంలో అన్ని వసతులతో తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ జిల్లాభవనం నిర్మాణం కోసం పూర్తి సహకారం అందిస్తామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి జర్నలిస్టుల కు హామీ ఇచ్చారు. టీయూడబ్ల్యూజే (ఐజేయు) వనపర్తి జిల్లా అధ్యక్షులు మాధవరావు ఆధ్వర్యంలో శుక్రవారం వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించారు. గతంలో మార్కెట్ విలువ ప్రకారం సర్వేనెంబర్ 92/1లో 0.10 గుంటల భూమిని యూనియన్ భవనం కోసం కేటాయించగా, మార్కెట్ విలువ డబ్బు రూ. లక్ష ట్రెజరీలో జమ చేయడం జరిగిందన్నారు. స్థలాన్ని ప్రభుత్వం యూనియన్ కు స్వాధీనం కూడా చేసిందని, సంబంధిత పత్రాలను జర్నలిస్టులు ఆయనకు సమర్పించారు. వాటిని పరిశీలించిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి మాట్లాడుతూ.. భవనము నిర్మాణానికి పూర్తి సహకారం అందిస్తామని, అందుకు ప్రెస్ అకాడమీ చైర్మన్ కే శ్రీనివాసరెడ్డి సహకారం కూడా తీసుకుంటామని, ప్రభుత్వం దృష్టికి



తీసుకువెళ్లి నిధులను మంజూరు చేయిస్తామన్నారు. భవన నిర్మాణం కోసం అవసరమైన డిజైన్ ను జర్నలిస్టులు రూపొందించుకోవాలని సూచించారు. జర్నలిస్టులు యూనియన్ పక్షాన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బి.రాజు, యూనియన్ సీనియర్ నాయకులు ఉషన్న, మల్యాల బాలస్వామి, ప్రశాంత్, జిల్లా, కోశాధికారి మన్యం, ఉపాధ్యక్షులు కమాల్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆంజనేయులు, నరసింహా రాజు, నియోజకవర్గ అధ్యక్షుడు విజయ్ కుమార్, రవికాంత్, వేముల తిరుపతయ్య, యాకూబ్ , పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు అరుణ్ కుమార్, సిలుమర్తి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# పత్తి దిగుమతులపై సుంకాల తగ్గింపును ఉపసంహరించుకోవాలి

**తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొంగరి వెంకట మావో**




**చేర్యాల సెప్టెంబర్ 05 (జనంసాక్షి) :** కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం స్వదేశీ పత్తి రైతులను నట్టేట ముంచడానికి పూనుకున్నదని విదేశీ పత్తి దిగుమతుల సుంకాలను 11శాతం తగ్గించడాన్ని వెంటనే విరమించుకోవాలని తెలంగాణ రైతు సంఘం సిద్దిపేట జిల్లా కార్యదర్శి కొంగరి వెంకట మావో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం విదేశీ పత్తి దిగుమతి తగ్గింపు నోటిఫికేషన్ పత్రాలను రైతు సంఘం ఆధ్వర్యంలో చేర్యాల పాత బస్టాండు కూడలిలో నిరసన తెలియజేసి నోటిఫికేషన్ పత్రాలను దగ్ధం చేసి ఈ నోటిఫికేషన్ ఒప్పందాన్ని విరమింపజేయాలని డిమాండ్ చేశారు. స్వదేశీ పత్తి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కొంగరి వెంకట మావో మాట్లాడుతూ.. ఇప్పటికే పత్తి పంటకు గిట్టుబాటు ధర లేక నష్టపోతు ఆత్మహత్యల పాలవుతున్నారని ఈ పత్తి రైతులను మరింత ప్రమాదంలోకి నెట్టే విధంగా అనుసరిస్తున్న బిజెపి ప్రభుత్వ విధానాలను రైతులంతా ఖండించాలని పిలుపునిచ్చారు. వెంటనే బిజెపి మోడీ ప్రభుత్వం దిగుమతి సుంకాలను 50 శాతానికి పెంచాలని, పత్తి పంటకు గిట్టుబాటు ధర 10 వేల 75 రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో రైతు సంఘం నిర్వహించే పోరాటాలకు రైతులు మద్దతు తెలుపుతూ పార్టీలకతీతంగా పాల్గొని మోడీ అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని రైతులంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బండకింది అరుణ్ కుమార్, బెజాడి మల్లారెడ్డి, జక్కుల ఎల్లయ్య, తుప్పతీరాజు, దండమైన భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# సింగిల్ విండో గోదాం నిర్మాణానికి మార్కింగ్

**- పాల్గొన్న సింగిల్ విండో చైర్మన్ లోడే రఘు యాదవ్**



**రేవల్లి, సెప్టెంబర్ 05 (జనంసాక్షి)**
రేవల్లి మండలంలోని తల్పునూర్ గ్రామంలో సింగిల్ విండో గోదాం నిర్మాణానికి మార్కింగ్ చేశారు. ఈ కార్యక్రమానికి సింగిల్ విండో చైర్మన్ లోడే రఘు యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్రామానికి ఎరువులు, పిండి సంచులు నిలువ చేసుకోవడానికి వీలుండే విధంగా గోదాం ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. దీనికిగాను సింగిల్ విండో తరపున 5 లక్షల రూపాయల నిధులు, మిగిలిన నిధులు ఎమ్మెల్యే నిధుల నుండి సమకూర్చే విధంగా ఏర్పాటు చేశామని తెలిపారు. అనంతరం గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ వెంకటేష్ మాట్లాడుతూ గ్రామంలో అభివృద్ధి పనులు చేస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. సింగిల్ విండో గోదాం మంజూరుకు సహకరించిన ఎమ్మెల్యే మేఘారెడ్డికి, విండో చైర్మన్ లోడే రఘు యాదవ్ కు, కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి మండలం ఇంచార్జ్ సత్య శిలా రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ లోడే రఘు యాదవ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు నరసింహ, పార్టీ నాయకులు బాలరాజు, కృష్ణయ్య, రవి, మల్లేష్, బాలపిరు, జలీల్, కృష్ణయ్య గ్రామస్తులు నాగిరెడ్డి, మహేష్, నరసింహ, భాస్కర్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు వరం సీఎంఆర్ఎఫ్

**చిలప్ చేడ్,05సెప్టెంబర్ జనంసాక్షి :** నిరుపేద ప్రజలకు సీఎం సహాయనిది పథకం ఒక వరం అని గౌరవ నర్సాపూర్ శాసన సభ్యురాలు సునీత లక్ష్మా రెడ్డి అన్నారు. చిలప్ చేడ్ మండలంలోని గౌతాపూర్ గ్రామానికి చెందిన సీఎం సహాయనిధి లబ్ధిదారుల చెక్కులను హైదరాబాద్ లోని తన



నివాసంలో గౌతపూర్ పంచాయతీ పరిధిలోని మేగ్య తాండకు చెందిన రాట్ల సామ్య నాయక్ కు రూ. 18000 ల చెక్కు గౌతపూర్ కు చెందిన ఇండ్ల లక్ష్మి కి రూ. 12000 ల రూపాయల సీఎం సహాయనిధి చెక్కులను గ్రామ తాజా మాజీ సర్పంచ్ స్వరూప విట్టల్ కు అందజేయడం జరిగింది.

## బొజ్జ గణపయ్యకు 56 రకాల ప్రసాదాలు



**సంగారెడ్డి, సెప్టెంబర్ 05( జనం సాక్షి)**
వినాయక నవరాత్రులు పురస్కరించుకొని జిల్లా కేద్రమైన సంగారెడ్డి పోతిరెడ్డిపల్లి శిల్పవెంచర్ సంజీవని హనుమాన్ దేవాలయంలో ఏర్పాటు చేసిన పంచముఖ గణపతికి కాలనీ వాసులు గణనాథునికి 56 రకాల ప్రసాదాలతో నైవేద్యం (ఛప్పన్ భోగ్) సమర్పించారు. అంతకు ముందు ఆలయ అర్చకులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో



గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ నాయకులు మాట్లాడుతూ శిల్పా వెంచర్ సంజీవిని హనుమాన్ దేవాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద నిత్యం పూజలందుకున్న లంబోదరుడిని శనివారం నిమజ్జనం చేయనున్నట్లు తెలిపారు. కాలనీలోని ప్రజలు హాజరై నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## గ్రామ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేయాలి

**- మైనంపల్లి హన్మంత రావు**




**తూప్రాన్ సెప్టెంబర్5 (జనం సాక్షి):**
గ్రామ అభివృద్ధి కి కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు అన్నారు. శుక్రవారం రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరమ్ మాజీ అధ్యక్షులు చిట్కుల మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మనోహరాబాద్ మండలం ముప్పిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సింగి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు మైనంపల్లి హనుమంతరావును అయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్దే మొదటి ప్రాధాన్యత పనిచేస్తున్న మాజీ సర్పంచ్ శేఖర్ రెడ్డి ని మైనంపల్లి అభినందించారు. ఇదే స్ఫూర్తి తో ముందుకు వెళ్లాలని శేఖర్ రెడ్డి కి సూచించారు. మైనంపల్లి ని కలిసిన వారిలో ఎలక్షన్ రెడ్డి తదితరులు ఉన్నారు.



## రేషన్ షాపుల బంద్ విజయవంతం

**మాగనూర్(జనం సాక్షి):**
మా గనూర్ మండలంలో శుక్రవారం ఒకరోజు రేషన్ షాపుల బంద్ విజయవంతం అయింది.రేషన్ డీలర్ల సమ స్యల పరిష్కారం కోసం రాష్ట్ర అధ్యక్షులు బత్తుల రమేష్ బాబు పిలుపు మేరకు ఒక్కరోజు రేషన్ షాప్ ల బందు పాటించారు. ఈ సందర్భంగా డీలర్ల సంఘం అధ్యక్షులు బాల్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన రేషన్ డీలర్ల గౌరవ వేతనం 5000 రూపాయలు అలాగే కమిషన్ 300 రూపాయలు రేషన్ డీలర్లకు హెల్త్ కార్డులు మిగతా సమస్యల పరిష్కారించాలనీ డిమాండ్ చేస్తూ డీలర్లు బంద్ పాటించారు.ఈ కార్యక్రమంలో డీలర్లు నారాయణ నాగేశ్వరి సుదర్శ న్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు వైద్యులు ఆర్థిక సహాయం



**మల్దకల్ సెప్టెంబర్ 5 (జనంసాక్షి) :** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మల్దకల్ మండలం తాటికుంట గ్రామానికి చెందిన రాముడు,సంధ్య దంపతులు తాటికుంట రిజర్వాయర్లో చేపలు వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సమక్షంలో డాక్టర్ హర్ష వర్ధన్ గౌడ్ కుటుంబ సభ్యులు,చిన్నారులకు లక్కీ ,చైతన్య 20 వేలు రూపాయలు చెక్కులను ఆర్థిక సహాయం అందజేశారు. భవిష్యత్తులో కూడా అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ తిమ్మారెడ్డి, మాజీఎంపీపీ విజయ్,నాయకులు చంద్రశేఖర్ రెడ్డి,చక్రధర్ రెడ్డి, గోవిందు,నాగేంద్ర యాదవ్, జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

**చిన్నారుల చదువు బాధ్యత నేను తీసుకుంటా : బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి**

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీనియోజకవర్గ ఇంచార్జ్ బాసు హనుమంతు నాయుడు స్వగృహంలో శుక్రవారం



మల్దకల్ మండలం తాటికుంట గ్రామానికి చెందిన రాముడు, సంధ్య దంపతులు తాటికుంట రిజర్వాయర్లో చేపలు వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందిన విషయం అందరికి తెలిసిందే, అయితేగ్రామస్తులు కుటుంబ సభ్యులు,చిన్నారుల భవిష్యత్తుపై బాసు హనుమంతు నాయుడుని కలిశారు.ఈ సందర్భంగా చిన్నారుల చదువు బాధ్యత నేను తీసుకుంటానని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు.

## సమాజాభివృద్ధిలో విలేకరుల పాత్ర కీలకం

**- మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్**

**జడ్చర్ల, సెప్టెంబర్ 5 (జనంసాక్షి):** సమాజ అభివృద్ధిలో పత్రిక విలేకరుల పాత్ర, పనితీరు ప్రముఖ మైనదని మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ నివాసంలో నూతనంగా ఎన్నికైన జడ్చర్ల ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని ఎర్ర శేఖర్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారికి శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఎర్ర శేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలిచేది పాత్రికేయులని, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న సేవకులు అన్నారు. సన్మానం అందుకున్న వారిలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వడ్ల కృష్ణ, ప్రధాన కార్యదర్శి సుల్తాన్, ఉపాధ్యక్షుడు శేఖర్, జాయింట్ సెక్రటరీ మల్లేష్ , కోశాధికారి ప్రభాకర్ లు ఉన్నారు. కార్యక్రమంలో నాయకులు ఉన్నారు.







## టిటిడి ఆధ్వర్యంలో కుంకుమార్చన

**మెదక్ జిల్లా చిలప్ చేడ్,05సెప్టెంబర్ జనంసాక్షి :** మండలంలోని ఫైజాబాద్ గ్రామంలో తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో మంగళవారం నుండి గురువారం అర్ధ రాత్రి వరకు సత్సంగం భజన కార్యక్రమం నిర్వహించి శుక్రవారం రోజు గోపూజ, కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం తిరుమల తిరుపతి దేవస్థానం పూజారి అంబంపాటి లక్ష్మీనారాయణ ఉమ్మడి మెదక్ జిల్లా ఆర్గనైజర్, జిల్లా ఉపన్యాసకులు వై. రాంరెడ్డి అధ్యక్షతన గోపుజా, కుంకుమార్చన లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు వితరణ చేయడం జరిగినది. తధానంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదానానికి పెద్ద మొత్తములో విరాళం వచ్చినటువంటి దాతలకు శాలువాతో హనుమాన్ దేవాలయ కమిటీ సభ్యులు సత్కరించిన్నారు. ఈ కార్యక్రమం గ్రామ ప్రజల సహకారంతో ఘనంగా నిర్వహించడం జరిగిందని హనుమాన్ భజన మండలి సభ్యులు తెలియజేశారు.

## మొబైల్ ఫోన్లు అప్పగింత




**అల్లాదుర్గంసెప్టెంబర్ 5 (జనంసాక్షి) :** అల్లాదుర్గ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆరు మొబైల్ ఫోన్స్ రికవరీ చేసి ఒరిజినల్ ఓనర్స్‌కు అప్పగించినట్లు ఎస్ఐ శంకర్ తెలిపారు. ఎవరైనా తమ మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నట్లయితే వెంటనే అట్టి మొబైల్ ఫోన్ ఐఎంఈ నెంబర్, ఆధార్ కార్డు జిరాక్స్‌తో పోలీస్ స్టేషన్‌తో ఒక అప్లికేషన్ ఇచ్చినచో పోయిన మొబైల్ ఫోను ను సిఈఐఆర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ట్రాక్ చేసి ఒరిజినల్ ఓనర్‌కు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇలా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ తో చాలా సైబర్ నేరాలు జరుగుతున్నాయన్నారు. కావున పోన్ పోయిన వెంటనే పోలీస్ స్టేషన్‌లో కంప్లైంట్ చేయాలని ఎస్ఐ తెలిపారు.

## రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్లో నడిగడ్డలో భీమ్ఆర్మీ పోటీ

**-భీమ్ ఆర్మీ ఉమ్మడి జిల్లా కన్వీనర్ మాచర్ల ప్రకాష్**



**గట్టు,సెప్టెంబర్ 5 (జనం సాక్షి) :** స్థానిక ఎన్నికల్లో నడిగడ్డలో భీమ్ ఆర్మీ పోటీ చేస్తుందని భీమ్ ఆర్మీ ఉమ్మడి జిల్లా కన్వీనర్ మాచర్ల ప్రకాష్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో పెత్తందారులను, గ్రామ దోపిడీ దారులను, ఓడించడానికి, గ్రామ ప్రజలు మోసా లకు గురి కాకుండా యువతను సర్పంచ్లుగా పోటీ చేస్తామని అన్నారు.

# బతుకమ్మ పండుగకు ముందే మోడీ బహుమతి

**బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. బొంగోని సురేష్ గౌడ్**



**చేర్యాల సెప్టెంబర్ 05 (జనంసాక్షి) :**
దసరా బతుకమ్మ పండుగకు ముందే పేద ప్రజలకు నరేంద్ర మోడీ బహుమతి ఇస్తున్నారని బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. బొంగోని సురేష్ గౌడ్ తెలిపారు. శుక్రవారం మద్దూరు మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు మోకు ఉదయ్ రెడ్డి ఆధ్వర్యంలో భారత ప్రధాని గౌరవనీయులు నరేంద్రమోడీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.బొంగోని సురేష్ గౌడ్ మాట్లాడుతూ నరేంద్ర మోదీ ప్రభుత్వం జీఎస్టీని సులభతరం చేస్తూ,పేద,రైతు, మధ్యతరగతి ప్రజలకు ఊరట కలిగించే నిర్ణయాలు తీసుకుం దని తెలిపారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం ఎల్లప్పు డూ పేదల సంక్షేమమే ధ్యేయంగా తీసుకుని ముందుకెళ్తోందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి కూరెళ్ల రాజు గౌడ్,జిల్లా కౌన్సిల్ మెంబెర్ కూరెళ్ల కిరణ్ గౌడ్,మండల నాయకులు చింతల రాజు,బొంగోని బాలు, రాంచంద్రారెడ్డి, కుంభం రవీందర్ రెడ్డి,యామ శ్రీకాంత్, దాసరి కృష్ణా రెడ్డి చికోటి అజయ్, బర్రె ప్రభాకరరెడ్డి, ఊట్ల కొండల్ రెడ్డి, నారదాసు సందీప్,సాయి, తెంగార్ల నరేష్, మెడిశెట్టి బాలరాజు, మానుపటి సిద్దులు, కనుకయ్య, తదితరులు పాల్గొన్నారు.

**దసరా పండుగకు ముందే పేదలకు మోదీ బహుమతి**

**-మండల అధ్యక్షుడు మురళి కృష్ణ**

**మానవపాడు, సెప్టెంబర్ 05 (జనం సాక్షి) :** బీజేపీ ప్రభుత్వం జీఎస్టీ సులభతరం చేసిన సందర్భంగా మానవపాడు బీజేపీ మండల అధ్యక్షుడు మురళీ కృష్ణ అధ్వర్యంలో మోడీ చిత్రపటానికి పాలాబి షేకం చేశారు. వారు మాట్లాడుతూ.. రోజువారీ అవస రాలపై భారీ ఉపశమనం లభిం చనుంది అన్నారు. బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజశేఖర్ శర్మ, కిసాన్ మో ర్చా అధ్యక్షుడు తిమ్మప్ప, జిల్లా కౌన్సిల్ సభ్యుడు రాఘవయ్య, బీజేవైఎం మండల అధ్యక్షుడు రామాంజనేయులు, సీనియర్ నాయకులు మదన్, మధు, వెంకటేష్, శ్రీనివాసులు, బాబు పాల్గొన్నారు.



# భక్తి శ్రద్ధలతో మిలద్ ఉన్ నబీ









**రేవల్లి, సెప్టెంబర్ 05 (జనంసాక్షి)**
రేవల్లి మండలంలోని తల్పునూర్ గ్రామంలో ముస్లీం సోదరులు
మొహమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా మీలాద్ ఉన్ నబీ పండుగ ప్రత్యేక ప్రార్థనలు, భక్తి శ్రద్దలతో జరుపు కున్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని ముస్లిం సోదరులు గ్రామ ప్రజలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

**ఘనంగా మిలాద్ ఉన్ నబి వేడుకలు**

**అమరచింత జనం సాక్షి సెప్టెంబర్ 5 శుక్రవారం**
మహమ్మద్ ప్రవక్త జయంతిని పురస్కరించుకొని మిలాద్ ఉన్ నబి వేడుకలను శుక్రవారం అమరచింత మండల కేంద్రంలో ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని జామా మసీదులో ముస్లింలు మమ్మద్ ప్రవక్త పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆరోజు సాయంత్రం6:30 గంటలకు పట్టణంలోని మౌలాలి పీర్ల మసీదు ఆవరణలో ఈద్ మిలాద్ ఉన్ నబి వేడుకలను ముస్లింలు పెద్ద ఎత్తున కదిలి వచ్చి జరుపుకున్నారు. మొహమ్మద్ ప్రవక్త యొక్క కేసరాలను భక్తులకు ప్రదర్శించేటట్లు ఏర్పాటు చేశారు. ముస్లిం మహిళలు, యువకులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ వేడుకల కార్య నిర్వాహకులు ఇబ్రహీం, ఖయ్యూం, మై నద్దిన్ ఆధ్వర్యంలో జరిపారు. ముస్లిం పెద్దలు అల్తాఫ్ మౌలానా, ఫరీద్, అక్బర్ హుస్సేన్, రఫీ, మై మూద్ సయ్యద్ కలాం కాజా పాల్గొన్నారు.

**ఊర్కొండ, సెప్టెంబర్ 5 ( జనం సాక్షి)**
మహ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకుని మిలాద్ ఉన్ నబీ వేడుకలు భక్తి శ్రద్దలతో శుక్రవారం మండలంలోని ఊర్కొండపేట, తదితర గ్రామాలలో ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మస్జిద్ లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మస్జిద్ కమిటీ పెద్దలు మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త ప్రపంచానికి శాంతి, సౌభ్రాతృత్వాలను సోదరభావాన్ని బోధించారని గుర్తు చేశారు.వారి మార్గంలో పయనిస్తూ ప్రపంచ మానవాళి శ్రేయస్సు కోసం ప్రార్థించాలని సూచించారు. మహమ్మాద్ ప్రవక్త జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని సన్మార్గంలో నడుస్తూ వారి బోధనలు సార్థకం చేయాలని కోరారు. మజీద్‌లలో చిన్నారులు,పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు చేస్తూ మహ్మద్ ప్రవక్తను స్మరించుకున్నారు. సర్వమతాల సారాంశం ఒక్క టేనని, సమాజంలో హిందూ ముస్లిం భాయ్ భాయ్‌గా జీవనం కొనసాగిస్తూ గంగా జమునా తెహజీబ్‌ను కాపాడు కొంటూ, మతసామరస్యంతో ముందుకు సాగాలన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. మజీద్ కమిటీ సభ్యులు,ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

# అభివృద్ధికి విద్య మూలస్తంభం

**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**








**మహబూబ్ నగర్ బ్యూరో ఆగష్టు 05(జనం సాక్షి)**
ఏ దేశంలోనైనా అభివృద్ధికి విద్య మూలస్తంభం, దేశ పురోగతిని నడిపించే పౌరులను రూపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుంది మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మహబూబ్ నగర్ నగరంలోని వాగ్దేవి జూనియర్ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రపంచవ్యాప్తంగా పోటీ పడటానికి అవసరమైన నైపుణ్యాలు జ్ఞానంతో వ్యక్తులను శక్తివంతం చేయ డానికి ఉపాధ్యాయుడు కీలక పాత్ర పోషిస్తారని చెప్పారు. విద్యార్థులను మార్గదర్శకత్వం చేయడం, వారి సామర్థ్యాన్ని గుర్తించడం, వారిపై నమ్మకం ఉంచడం, అవగాహన కల్పించడం, వారిని ప్రోత్స హించడం, వారికి బోధించడం తద్వారా రేపటి నాయకులను రూపొందించడం ద్వారా దేశ భవి ష్యత్తును ఉపాధ్యాయులు రూపొందిస్తార సమాజ ంలో గురువు ప్రాముఖ్యతను ఒకే ఒక కోట్‌లో సంగ్రహించవచ్చు: "మంచి గురువు కొవ్వొత్తి లాంటివాడు, అది ఇతరులకు మార్గాన్ని వెలిగించ డానికి తనను తాను వినియోగించుకుంటుంది" అని చెప్పారు. పాఠశాలలు విశ్వవిద్యాలయాలలో ఉపాధ్యాయులు అందించే విద్య మార్గదర్శకత్వం విద్యార్థులను వైద్యులుగా, న్యాయవాదులుగా, చార్టర్డ్ అకౌంటెంట్లు ఇంజనీర్లుగా, రాజకీయ నాయకులుగా వివిధ కెరీర్ మార్గాల్లో రాణించడానికి వీలు కల్పిస్తుందన్నారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులను ఆయన ఘనంగా సన్మానించారు. అంతకుముందు మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. టి పిసిసి అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేంధర్, వాగ్దేవి జూనియర్ కళాశాల డైరెక్టర్ వెంకట్ రెడ్డి, పిఆర్టీయు జిల్లా అధ్యక్షులు శ్యాం బాబు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు ఖాజా పాషా, అంజద్, రాషెద్ ఖాన్, సిఎంఓ సుధాకర్ రెడ్డి, ఎఎంఓ దుంకుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

# డిసిసిబిలో అవినీతిపై విచారణ జరపాలి

**- ఎం బాల నరసింహా, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు**



**మహబూబ్ నగర్ బ్యూరో ఆగష్టు 05(జనం సాక్షి):**
ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్‌లో జరుగుతున్న అవినీతి అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి ప్రజల సొమ్మును కాపాడాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాల నరసింహ డిమాండ్ చేశారు. శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జిల్లా సమితి సమావేశం కొండికంటి పద్మావతి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు యం. బాల నరసింహ మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా డిసిసిబి బ్యాంక్ చైర్మన్, కొద్దిమంది అధికారుల కాసుల వేటలో కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ పూర్తిగా అవినీతి మయంలో కూరుక్కుపోయిందని మండిపడ్డారు. బ్యాంకులో ఒక్కరిద్దరి ఉన్నత స్థాయి అధికారులు సొంత నిర్ణయాలతో చలామణి అవుతూ ఉద్యోగులను సైతం వేధింపులకు గురి చేస్తున్నారని అన్నారు. పే స్కేల్ లేని ఉద్యోగులను బదిలీలు చేయడానికి ప్రభుత్వ నిబంధనలు లేకున్న కూడా బదిలీలు చేస్తామంటూ భయభ్రాంతులకు గురి చేస్తూ డబ్బులు వసూలు చేస్తున్నారని అన్నారు. ఉద్యోగులు బదిలీలు అయితే అనేక సమస్యలు ఉత్పన్నమైతే రైతులు ఇబ్బందులకు గురి అవుతారని అన్నారు. డీసీబీ బ్యాంకులో జరిగినటువంటి అన్ని పనులు కొనుగోళ్లపైన సమగ్రమైన విచారణ నిర్వహించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేనియెడల డిసిసిబి బ్యాంక్ పరిధిలో ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. రైతులకు అండగా ఉన్న బీసీసీబి బ్యాంకు వ్యవస్థను నిర్వీర్యం చేసే దిశలో చర్యలు ఉన్నాయని ఆరోపించారు. కోట్ల రూపాయల అవినీతి జరిగినట్లు ఆరోపణలు వస్తున్నాయని అన్నారు. ప్రాథమిక సహకార సంఘాలకుపూర్తిస్థాయిలో చైర్మన్ లను కేటాయించక పోవడం చేత రైతులకు తగిన సహాయం అందడం లేదని అన్నారు. కనుక జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని విచారణ చేపట్టి బ్యాంకులో జరుగుతున్న అవినీతి అక్రమల అరికట్టాలని డిమాండ్ చేశారు. పార్టీ గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు మహాసభలను పూర్తి చేసుకున్నామని ఈ మహాసభలలో ప్రజలకు సంబంధించిన అనేక అంశాలను తీర్మానాలు చేశామని తీర్మానాల అమలుకై ప్రత్యక్ష పోరాటాలకు సిద్ధమవుతామని పిలుపు నిచ్చారు. సెప్టెంబర్ 11 నుండి 17 వరకు జరుగుతున్న తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల్లో భాగంగా విస్తృతంగా సాయుధ పోరాట అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ సభలు సమావేశాలు ర్యాలీలు నిర్వహించాలని అన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజా సంఘాల నిర్మాణం చేస్తూ పార్టీ నిర్మాణానికి కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ సీనియర్ నాయకులు, డిసిసిబి మాజీ డైరెక్టర్ యం.నరేందర్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి బి బాలకిషన్,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి.సురేష్, డి.రాము, గోవర్ధన్,బాగీ కృష్ణ యాదవ్, జిల్లా సమితి సభ్యులు శ్రీను,చాంద్ భాషా, ఆంజనేయులు, మహేష్,దేవానంద్, సత్యనారాయణ రెడ్డి, భార్గవి, శివ తదితరులు పాల్గొన్నారు.




## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి**

**మక్తల్, సెప్టెంబర్ 05 (జనంసాక్షి)**
సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు. మక్తల్ మండల కేంద్రంలోని ఆజాద్ నగర్‌కు చెందిన యండి పజ్లూర్ రెహమాన్ ఇతనీ ఫోన్ వాట్సాప్‌లో ఆర్‌టిఓ చాలన్. ఎపికే మెసేజ్ రాగా ఈ నెల ఒకటవ తేదీన ఇతని అకౌంట్ లో నుంచి 1,30,004/- డెబిట్ అయింది. ఇతను వెంటనే మక్తల్ పోలీసులను ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డిని సంప్రదించగా వారు 1930 కాల్ చేపించి కంప్లైంట్ రిజిస్టర్ చేపించి తర్వాత ఇన్వెస్టిగేషన్ చేశారు. అనంతరం అతను పోగొట్టుకున్న 1,30,004/- అమౌంట్‌ను శుక్రవారం తిరిగి అతనికి అకౌంట్లో క్రెడిట్ అయింది. అతను అమౌంట్ పోయిన వెంటనే పోలీసు వారిని సంప్రదించగా వారు వెంటనే స్పందించి డబ్బులు రికవరీ చేపించారు. పాజ్లూర్ రహ్మాన్ తన అమౌంటు తిరిగి అకౌంట్లో వచ్చినందున ఆనందంతో పోలీస్ స్టేషన్ కి చిన్న వాచ్ గిఫ్ట్ గా ఇవ్వడం జరిగింది అని ఎస్సై భాగ్యలక్ష్మి తెలిపారు. ప్రస్తుతం ఆధునిక టెక్నాలజీ పెరిగినందున సైబర్ నేరగాళ్లు ప్రజల యొక్క వీక్నెస్ దృష్టిలో ఉంచుకొని వారికి ఆన్లైన్లో లాటరీ తగిలిందని, గిఫ్టులు వచ్చాయని వివిధ రకరకాలుగా ఎరవేసి సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని సైబర్ నేరాల పట్ల ప్రజలు తగిన జాగ్రత్తలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండి తోటి వారికి అవగాహన కల్పించాలని సూచించారు. సైబర్ నేరానికి గురైతే తప్పకుండా 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని లేదా లోకల్ పోలీసులను సంప్రదించాలని ఎస్సై కోరారు.

## అక్రమ రవాణా ఇసుక టిప్పర్ పట్టివేత

**మిడ్జిల్ సెప్టెంబర్ 5(జనం సాక్షి)**
మండలంలోని కొత్తపల్లి గ్రామ శివారులోని దుందుభినది వాగు నుండి రాత్రి వేళలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్ ను గురువారం రాత్రి పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు తెలిపిన వివరాల ప్రకారం మిడ్జిల్ మండలంలోని కొత్తపల్లి గ్రామ శివారులో ఉన్న దుందుభి నది నుండి ఎలాంటి అనుమతులు లేకుండా ట్రాక్టర్ల ద్వారా తీసుకువచ్చి ఒక దగ్గర కుప్పగా పోసి అక్కడినుండి రాత్రి వేళల్లో దొంగ చాటుగా టిప్పర్ల ద్వారా ఇసుకను వేరే ప్రాంతాలకు తరలిస్తున్నారని సమాచారం మేరకు పోలీసులు కాపు కాసి గురువారం రాత్రి ఒక ఇసుక టిప్పర్ ను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేశామని తెలిపారు.

## గుడేబల్లూర్ వద్ద రోడ్డు ప్రమాదం

**- డ్రైవర్‌కు గాయాలు**

**కృష్ణ, సెప్టెంబర్ 5 (జనం సాక్షి)**
:కృష్ణ మండలం పరిధిలోని గుడేబల్లూర్ గ్రామ శివారులో నల్లగట్టు దగ్గర శుక్రవారం చేపల లారీ వ్యాన్ ఎదురుగా వస్తూ డి కొన్నాయి. మక్తల్ నుంచి రాయిచూర్ వెళుతున్న బొలెరో వ్యాన్ డ్రైవర్ అతివేగంగా నడుపుతూ హిందూపూర్ వైపు వెళుతున్న బెలగాం వెళుతున్న లారీనీ ఢీ కొనడంతో చేపలు రోడ్డుపై చెల్లా చెదురు గా పడిపోయాయని అని అన్నారు. డ్రైవర్ కు తీవ్ర గాయాలయ్యాయి చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారని కృష్ణ ఎస్సై తెలిపారు. లారీ డ్రైవర్ జ్యోతి రామ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నమని తెలిపారు.



# గురువుది అత్యున్నతస్థానం



టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి



**సంగారెడ్డి, సెప్టెంబర్ 05( జనం సాక్షి)**

గురువుకు మన సంప్రదాయం అత్యు న్నత స్థానం ఇచ్చిందని టిజిఐఐసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి అన్నారు. శు క్రవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ పిల్లలను బావి పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. అనంతరం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులను శాలువా, మెమొంటో ప్రశాంత్రాపత్రం తో సత్కరించారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా సత్కారం పొందిన వారు యన్.కృష్ణ రెడ్డి పీజీ హెచ్ఎం జడ్పీహెచ్ఎస్ తాటిపల్లి, పి.భాస్కర్ రెడ్డి ఎస్ ఏ ఫిజికల్ సైన్స్ జడ్పిహెచ్ఎస్ కంకల్ తెలుగు మీడియం, బి.వసంత్ ఎస్జిటి ఎంపీపీ ఎస్ బొడిశెట్టిపల్లి, పి.జ్యోతి ఎస్జిటి ఎంపీపీ ఎస్ బచ్చు గూడెం పటాన్చెరు, బి.బాలయ్య సంగారెడ్డి జిల్లా పిజి హెచ్ఎం క్వాలిటీ కో -ఆర్డినేటర్ సమగ్రశిక్ష లు కలెక్టర్, ఎమ్మెల్సీ చేతుల మీదుగా అందజేశారు.

### శ్రీ సరస్వతి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం




**మానవపాడు, సెప్టెంబర్ 05 (జనం సాక్షి )**

ఎర్రవల్లి మండల పరిధిలోని శ్రీ సరస్వతి ఇంటర్నేషనల్ సీబీఎస్ఈ పాఠశాల నందు ఎర్రవల్లి శ్రీ సరస్వతి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో, శాంతినగర్ లోని శ్రీ రాఘవేంద్ర హై స్కూల్ గద్వాల్ సంస్కార్ స్కూల్ ఎర్రవల్లి శ్రీ సరస్వతి మెయిన్ క్యాంపస్, శ్రీ సరస్వతి ఏసీ క్యాంపస్ పాఠశాలల ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయ బృందం వారు ఎర్రవల్లిలోని శ్రీ సరస్వతి ఇంటర్నేషనల్ సీబీఎస్ఈ ఏసీ క్యాంపస్ నందు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎర్రవల్లి మండల విద్యాశాఖ అధికారి అమీర్ పాషాకు పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు.

ఈ కార్యక్రమానికి విచ్చేసిన విద్యాశాఖ అధికారి మొదటగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఎంఇఒ, శ్రీ సరస్వతి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ శ్రీ వీర గోవర్ధన్ రెడ్డి మాట్లాడారు. ఎర్రవల్లి శ్రీ సరస్వతి గ్రూప్ ఆఫ్ స్కూల్ చైర్మన్ శ్రీ వీర గోవర్ధన్ రెడ్డి, డైరెక్టర్ శ్రీ వీర శ్రీనివాస్ రెడ్డి, కరస్పాండెంట్ శ్రీమతి మధులిక రెడ్డి, గద్వాల్ సంస్కార్ స్కూల్ ప్రిన్సిపల్ సంధ్య రెడ్డి, శాంతినగర్ హైస్కూల్ ప్రిన్సిపాల్ స్వర్ణ, ఎర్రవల్లి శ్రీ సరస్వతి ఇంటర్నేషనల్ ఏ/సీ క్యాంపస్ ప్రిన్సిపల్ సుధీర్ కుమార్, శ్రీ సరస్వతి మెయిన్ క్యాంపస్ ప్రిన్సిపాల్ నందిని కేని, వైస్ ప్రిన్సిపాల్ మహిమ శ్రీ, ఆయా పాఠశాలల అధ్యాపక బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

### చెరువు కట్ట వాకింగ్ క్లబ్ ఆధ్వర్యంలోఉపాధ్యాయులకు సన్మానం



**చేర్యాల (జనంసాక్షి ) సెప్టెంబర్ 05 :** ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని చేర్యాల మండల కేంద్రంలోని పెద్ద చెరువు కట్ట వాకింగ్ క్లబ్ ఆధ్వర్యంలో వాకింగ్ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. వాకర్స్ క్లబ్ సభ్యులు సీనియర్ జర్నలిస్టు తుంగ పవన్, పెద్ది తిరుపతిరెడ్డి, టి.నవీన్ రెడ్డి, బుట్టి సత్యనారాయణ, కొంగరి శ్రీధర్, శ్రీరామ్ వెంకటేష్,చందా శ్రీకాంత్, శ్రీనివాస్ రెడ్డి, ఆకుల శ్రీనివాస్, ముసిని భాస్కర్, చిట్టా నాగరాజు పాల్గొన్నారు.

### గిరిజన సంక్షేమ గురుకులంలో గురుపూజోత్సవం



**కౌడిపల్లి సెప్టెంబర్ 5, (జనంసాక్షి)**

మెదక్ జిల్లా కౌడిపల్లి గిరిజన సంక్షేమ గురుకులంలో శు క్రవారం ప్రిన్సిపల్ ఫణి కుమార్ ఆధ్వర్యంలో గురుపూ జోత్సవం నిర్వహించారు. జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ సునంద ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### గురువులే .. మార్గదర్శకులు

**పాపన్నపేట, సెప్టెంబర్ 5 (జనంసాక్షి) :**

తరగతి గదిలో విద్యార్థులను దేశ (యువత) భవితను తీర్చిదిద్దే మార్గ దర్శకులు ఉపాధ్యాయులేనని శ్రీవిద్య పాఠశాల ప్రిన్సిపల్ రవీందర్ పేర్కొన్నారు. కరస్పాండెంట్ నిటలాక్షప్ప,సుమన్ తదితరులు పాల్గొన్నారు.









### జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారం

### - 9 మంది ఉపాధ్యాయులకు కలెక్టర్ చేతుల మీదుగా సత్కారం

**సంగారెడ్డి, సెప్టెంబర్ 05 (జనం సాక్షి)**

గురువు లేని విద్య గుడ్డి విద్య అన్నారు. పెద్దలు ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు ప్రముఖ పాత్ర పోషిస్తారు. విద్యార్థుల భవిష్యత్తు గురువుల చేతిలోనే ఉంటుంది.. ఉపా ధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా స్థాయిలో ఉపాధ్యా యుల పని తీరు పరిశీలించి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేశారు. కొండాపూర్ మండల పరిధిలో 9 మంది ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయులుగా పురస్కారం దక్కింది. శుక్రవారం సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి పురస్కరించుకొని జిల్లా కేంద్రమైన సంగారెడ్డి కలెక్టర్ ఆడిటోరియంలో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయు లను జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, టిజిఐఐసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి, డిఆర్ఓ పద్మజారాణి, జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా శాలువా మెమొంటో ప్రశంసా పత్రం అందజేశారు.

**కొండాపూర్ మండలం ఉత్తమ ఉపాధ్యాయులు వీరే...**

కొండాపూర్ మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికై కలెక్టర్ చేతుల మీదుగా సత్కారం పొందారు. ఎల్.సంజీవరావు జిహెచ్ఎం జడ్పిహెచ్ఎస్ మారేపల్లి, ఎస్.సంబశివుడు ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మల్కాపూర్, పి.బాలకృష్ణ ఎస్ఏ హిందీ, జిల్లా పరిషత్ పాఠశాల మల్కాపూర్, మల్లికార్జున్ ఎస్ఏ మాథ్స్ జడ్పిహెచ్ఎస్ మారేపల్లి, ఎం.మల్లయ్య ఎస్ఏ మాథ్స్, జడ్పిహెచ్ఎస్ గంగారాం, ఎం..మోతిలాల్ ఎస్ఏ ఇంగ్లీష్, జడ్పిహెచ్ఎస్ గొల్లపల్లి, ఎస్. లక్ష్మణ్ ఎస్జిటి ప్రాథమిక పాఠశాల సిహెచ్ గోపులారం, ఎస్. నర్సింలు ఎస్జిటి ప్రాథమిక పాఠశాల మారేపల్లి, పి.కవిత ఎస్ఓ కేజీబీవీ కొండాపూర్‌లు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా సత్కారం పొందారు.కార్యక్రమం లో మండల విద్యాధికారి దశరథ ఉన్నారు.

### ఉత్తమ ఉపాధ్యాయురాలిని సన్మానించిన జిల్లా కలెక్టర్



**మాగనూర్ (జనం సాక్షి):** ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న ఉపాధ్యాయురాలు పుంజనూర్ సంధ్యను ఉపాధ్యాయ దినోత్సవం రోజున జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ సన్మానించారు. మండల కేంద్రానికి చెందిన పుంజనూరు సంధ్య స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మ్యాథ మెటిక్స్ ఉపాధ్యాయురాలుగా బోధిస్తు న్నారు. ఎంఈఓ మురళీధర్ రెడ్డి ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు ఆమెను అభినందించారు.

### ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**మాగనూర్ (జనం సాక్షి):**

మా గనూర్ మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులను శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆనంద్ గౌడ్ ఎంఈఓ మురళీధర్ రెడ్డి లు ఘనంగా సన్మానిం చారు. మండలంలో ఎంపికైన ఉపాధ్యా యుని ఉపాధ్యాయులకు అవార్డుతో పాటు సర్టిఫికెట్ మెమొంటో అందజేశారు. ఉపాధ్యాయులు, సిఆర్‌పిలు ఎల్లా గౌడ్ కే కృష్ణ పాల్గొన్నారు.

### చిట్కుల్‌లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**పటాన్చెరు ఆగస్టు 5 (జనం సాక్షి)**

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చిట్కుల్ ఎన్ఎంఆర్ క్యాంపు కార్యాలయంలో సర్వేపల్లితో పాటు సావిత్రి బాయి పూలే, జ్యోతి బాపులే చిత్రపటాలకు పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ భావితరాల భవిష్యత్తుకు విద్యనే పునాది అని నమ్మి ఆచరించిన మహోన్నత వ్యక్తి రాధాకృష్ణ అని కొనియాడారు. ఉపాధ్యాయులకు అందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# ఉపాధ్యాయులే రేపటి తరానికి దిక్సూచి



**టీచర్స్ డే సందర్భంగా ఉపాధ్యాయులకు ఘన సన్మానం**

**చేర్యాల సెప్టెంబర్ 05 (జనంసాక్షి) :** ఉపాధ్యాయులే రేపటి తరానికి దిక్సూచి అని ఆకునూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మేడిచెల్మి అయోధ్య అన్నారు. గురుపూజ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులను విద్యార్థులు పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరించారు. పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ తోట్ల రాజేశ్వరి, ఏ ఏపీసీ సభ్యులు అందె అశోక్, కాంప్లెక్స్ హెచ్ఎం శనిగరం వీరస్వామి, ఉపాధ్యాయులు నాగిళ్ళ శ్యామ్ సుందర్ రెడ్డి, ఉప్పల ప్రేమ్ కుమార్, దాసరి సమ్మయ్య, చౌదరిపల్లి నరేష్, బండ సరోజిని దేవి, గిరక భవాని, తదితరులు పాల్గొన్నారు.

**సర్వేపల్లి రాధాకృష్ణన్‌కు ఘన నివాళి**



**భూత్పూర్ సెప్టెంబర్ 5(జనంసాక్షి):** మండలంలో స్వర్గీయ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి వేడుకలు నిర్వహించారు. తాటిపర్తి గ్రామంలో ఆయన విగ్రహానికి మాజీ సర్పంచ్ ఆకుల వెంకటయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. నాయకులు ఫసియోద్దీన్, కేశవులు, లవయ్య,బాలరాజు,విక్రమ్, కాశీప్యాంద్యన్, కేశవులు, సిద్దయ్య, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

**మామిడి మడ లో ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవం**



**ఖిల్లా ఘనపురం, సెప్టెంబర్,5,( జనం సాక్షి ) :** మండల పరిధిలోని మామిడిమాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ఉపాధ్యాయ దినోత్సవంన్ని ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు డి.చెన్నప్ప విద్యాభిమాని చాంద్ భాషా, ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించారు. సీనియర్ ఉపాధ్యాయులు రవిశంకర్, శ్రీనివాసులు ,పద్మకుమారి, విజయ్ కుమార్, రజనీకాంత్,షైనీ జేమ్స్,ఆసియా,లీలావతి, యాదయ్య పాల్గొన్నారు.



**గురువులను సన్మానించిన డాక్టర్ కాకర్ల భీమయ్య**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి) :** డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా డాక్టర్ కాకర్ల భీమయ్య తాను 1973 సింగర్ బేస్ పాఠశాలలో గణితము ఉపాధ్యాయుడు శివాజీ, 1979 మార్కెట్ లైన్ ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయుడు పోలప్ప లకు శాలువాతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు పొందారు.

**శ్రీ రైజింగ్ కిడ్స్ స్కూల్ లో టీచర్స్ డే**

**సంగారెడ్డి, సెప్టెంబర్ 05( జనం సాక్షి)** సదాశివపేట గురు నగర్ కాలనీలో గల శ్రీ రైజింగ్ కిడ్స్ స్కూల్లో శుక్రవారం టీచర్స్ డే జరుపుకున్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవం( గురుపూజోత్సవం) జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ హైమావతి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా శుక్రవారం పాఠశాల ఆవరణలో విద్యార్థులతో కలిసి టీచర్స్ డే ఉత్సాహంగా జరుపుకున్నట్లు తెలిపారు.

**ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం**

**మక్తల్, సెప్టెంబర్ 05 (జనంసాక్షి)** ఉపాధ్యాయ దినోత్సవాన్ని పెన్షనర్స్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కన్యకా పరమేశ్వరి దేవాలయంలో అధ్యక్షుడు గోపాలం సర్వేపల్లి రాధాకృష్ణన్ ఫోటోకు పూలమాలవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విశ్రాంత ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అధ్యక్ష కార్యదర్శులు బి.గోపాలం, బి. భాస్కర్, కోశాధికారి సిద్ది లింగయ్య, రాష్ట్ర నిర్వహణ కార్యదర్శి సూర్య ప్రకాష్, గౌరవ అధ్యక్షుడు బి. సంజన, తదితరులు పాల్గొన్నారు.

**గుడేబల్లూర్ మార్గదర్శి పాఠశాలలో**





**కృష్ణ, సెప్టెంబర్ 5 (జనం సాక్షి):** మండలంలోని గుడేబల్లూర్ మార్గదర్శి పాఠశాలలో శుక్రవారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ డి. నరసింహులు మేనేజ్మెంట్ అధ్యక్షులు ప్రహ్లాద రెడ్డి, మాగనూరు మార్గదర్శి విద్యాలయం ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ రెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు భీమ్ రెడ్డి ఉప ప్రధానోపాధ్యాయులు శ్రీలత ఉపాధ్యాయులు చైత్ర రేణుక మహేశ్వరి స్వాతి భవాని నికిత ఉపాధ్యాయులు నవీన్ కుమార్ రెడ్డి లక్ష్మణ్ విద్యార్థులు పాల్గొన్నారు.

**సమాజంలో గురువు పాత్ర విశిష్టమైనది**
**- మండల విద్య అధికారి వెంకటయ్య**



**మిడ్జిల్ సెప్టెంబర్ 5 (జనం సాక్షి)** సమాజంలో గురువు పాత్ర ఎంతో విశిష్టమైనదని మండల విద్యాధికారి వెంకటయ్య అన్నారు. సెప్టెంబర్ 5 న ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టీఎస్‌యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు నరసింహులు, మల్లయ్య, వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డి, కృష్ణ నాయక్, జానకమ్మ, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

**ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివి**
**- వార్డెన్ రాంగోపాల్ సూచనలు**

**మానవపాడు, సెప్టెంబర్ 5 (జనం సాక్షి ) :** మానవపాడు మండల కేంద్రంలోని.. ఎస్సీ వసతి గృహంలో హెచ్‌డ బ్ల్యూట గోపాల్ అధ్యక్షతన ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని ఘనంగా నిర్వహించారు. వార్డెన్ రాం గోపాల్ మాట్లాడుతూ విద్యా ప్రాముఖ్యతను ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు. కాశపోగు బాబు, తదితరులు పాల్గొన్నారు.

**క్లాస్మేట్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం**



**నాగర్ కర్నూల్సె, ప్టెంబర్ 5(జనంసాక్షి):** నాగర్ కర్నూల్‌లోని తీగల వెంకటస్వామి కన్వెన్షన్ హాల్లో క్లాస్మేట్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని వివిధ మండలాలలో నూతనంగా విధులలో చేరిన ఉపాధ్యాయులను మరియు ప్రమోషన్ పొందిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ముఖ్య అతిథిగా జిల్లా పరీక్షల అధికారి బి.రాజశేఖర్ రావు పాల్గొని మాట్లాడారు. క్లాస్మేట్ క్లబ్ వ్యవస్థాపకులు వాసా రాఘవేంద్రర్మా మాట్లాడుతూ క్లాస్మేట్ క్లబ్‌లో నిర్వహించేటటువంటి విద్యార్థులకు మేలు చేసే కార్యక్రమాలు ఎక్కడ ఏ ఉపాధ్యాయుడు ఏ పాఠశాలలో నిర్వహించిన తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.డాక్టర్ లక్ష్మణ్, అఖిల్ విశ్వప్రసాద్, వెంకటయ్య గౌడ్, రాష్ట్ర కార్యదర్శి కె. లక్ష్మణ్, జిల్లా అధ్యక్షుల కె పీ ప్రసాద్ సువర్ణ లు, రాష్ట్ర అధ్యక్షుడు పోలా శ్రీనివాసులు, డివిజన్ అధ్యక్షుడు ఎండి ఖాజా, ప్రధాన కార్యదర్శి కె కిరణ్, కోశాధికారి ఆర్ సురేందర్, జిల్లా కోశాధికారులు సూర్య కళా సురేందర్, కె. బాలరాజు, తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ శోభా రెడ్డి, కందూరు లక్ష్మణ స్వామి, బై పరమేశ్వర్, కార్యదర్శి రాజయ్య, కూన జయకిరణ్, కల్వకుర్తి అధ్యక్షుడు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.







# విద్యార్థులకే కాక తోటి ఉపాధ్యాయులకు ప్రేరణ కావాలి

మరింత ఉన్నత స్థాయికి చేరతాయి అని సూచించారు. జిల్లా విద్యా అధికారి గోవింద రాజు మాట్లాడుతూ ఉపాధ్యాయులు పిల్లల మనసుల్లో నిలిచిపోయేలా బోధన చేయాలనీ. బోధన విద్యా ర్థులకు జీవితాంతం గుర్తుండేలా, వారికి మార్గదర్శకత్వం చూపేలా ఉండాలి అని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి విద్యాసాగర్, సెక్టోరల్ అధికారులు నాగార్జున రెడ్డి, శ్రీనివాస్ యాదయ్య శెట్టి, సూపరింటెండెంట్ నరసింహ రెడ్డి, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సేవలకు లభించిన గుర్తింపు మాకు మరింత ఉత్సాహం, బాధ్యతను పెంచుతోంది" అని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో ప్రసంగాలతో ఉపాధ్యాయుల పట్ల తమ కృతజ్ఞతను తెలియజేస్తూ, వేడుక వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చారు. చివరగా కలెక్టర్ సిక్త పట్నాయక్ ఉపాధ్యాయులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ మీ కృషి వల్లనే రేపటి సమాజం జ్ఞాన సమాజంగా రూపుదిద్దుకుంటుందిఅని అన్నారు.

## ప్రశాంతమైన వాతావరణంలో శోభాయాత్ర

**- రాజగోపాల్ పేట ఎస్సై టి. వివేక్**

**నంగునూర్, సెప్టెంబర్ 5(జనం సాక్షి)**




పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్ ఆదేశానుసారంగా నంగునూర్ మండలం లో సెప్టెంబర్ 05, 06 వ తేదీ శుక్రవారం, శనివారం, నాడు జరగనున్న వినాయక నిమజ్జన కార్యక్రమం సందర్భంగా జరిగే శోభయాత్ర రూట్ లు మరియు నిమర్జనం సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తుతోపాటు, పోలీసుపరంగా అవసరమైన అన్ని చర్యలు చేపట్టామని జరిగిందని రాజగోపాల్ పేట టి.ఎస్సై వివేక్ పేర్కొన్నారు. వినాయక శోభయాత్రలో డీజేల వినియోగంతోపాటు బాణాసంచా కాల్చడంపై నిషేధం విధించామన్నారు.

## జర్నలిస్టుల మండల కమిటీ ఎంపిక అధ్యక్షుడుగా సాక్షి బాలరాజ్ ఏబీఎన్ నాగరాజ్

**-ముఖ్య అతిథులుగా గండీడ్ మండలం సాక్షి గోపాల్ ఏబీఎన్ నర్సిములు**

**మహమ్మాదాబాద్ సెప్టెంబర్ 05: (జనంసాక్షి) :**

మహమ్మాదాబాద్ మండల జర్నలిస్ట్ ల మండల నూతన కమిటీని శుక్రవారం గండీడ్ పాత్రికేయుల కమిటీ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు గౌరవ అధ్యక్షులుగా నాగరాజు, ఆంధ్ర జ్యోతి అధ్యక్షులుగా బాలరాజ్, సాక్షి ఉపాధ్యక్షులుగా దస్తయ్య, మన తెలంగాణ ప్రధాన కార్యదర్శి దానకారి రవి ఆంధ్రప్రభ కోశాధికారి గా గోవర్ధన్ నమస్తే తెలంగాణ సహాయ కార్యదర్శులుగా రాజు నవతెలంగాణ ఆంజనేయులు సూర్య సలహా దారురులు దస్తయ్య ఈనాడు రవి కుమార్ వార్త రఘుపతి రెడ్డి మెట్రో గౌరీశంకర్ గ్రేట్ తెలంగాణ మల్కయ్య (జనంసాక్షి)లను ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. ఈ సందర్భంగా నూతన మండల అధ్య క్షులు బాలరాజ్ మాట్లాడుతూ మండల పాత్రికే యులకు ఏ సమస్య లు వచ్చిన ముందుండి పరి ష్కారం చేయడానికి కృషి చేస్తానన్నారు జర్నలిస్ట్ లు ఐకమత్యం తో ఉండాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం లో గండీడ్ మండల కమిటీ అధ్యక్షులు గోపాల్ నర్సిములు మండల విలేకరుల తదితరులు పాల్గొన్నారు.



# గంగమ్మ ఒడిలోకి గణపయ్యలు


























**- కావేరమ్మపేట కేజీఎఫ్ గణేష్ లడ్డు @ 1,11,111..**

**జడ్చర్ల, సెప్టెంబర్ 5 (జనం సాక్షి):**

జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలో గణేష్ నిమజ్జనాన్ని ఘనంగా నిర్వహించారు. గత తొమ్మిది రోజులుగా పట్టణంలో ఘనంగా పూజలు అందుకున్న గణనాథులు శుక్రవారం గంగమ్మ ఒడిలోకి చేరారు. నిమజ్జనాన్ని పురస్కరించుకొని సిగ్నల్ గడ్డపై తాహసిల్దార్ కార్యాలయం ఎదురుగా జడ్చర్ల ముదిరాజ్ సంఘం గణేష్ నిమజ్జన ఉత్సవ కమిటీ అధ్యక్షులు కావలి నరసింహులు ఆధ్వర్యంలో నిమజ్జనానికి తరలుతున్న గణనాథులకు ఘనంగా స్వాగతం పలికారు. ముదిరాజ్ సంఘం ఉత్సవ కమిటీ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిమజ్జనానికి బయలుదేరుతున్న భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. నేతాజీ చౌరస్తాలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో గణనాథులకు ఘనంగా స్వాగతం పలికారు. కావేరమ్మ పేట గణేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపయ్య లడ్డును వేలంలో గ్రామానికి చెందిన జుర్రు రాకేష్ యాదవ్ రూ.1,11,111 లక్షలకు దక్కించుకున్నారు. కావేరమ్మపేట భగత్ సింగ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని లడ్డును రూ. 66 వేలకు గుబ్బ మహేష్ దక్కించుకున్నారు. 10వ వార్డు పోచమ్మ దేవాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన గణనాథుడు నిమజ్జనానికి తరలి వెళ్లాడు. నిమజ్జనం సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలోని గణనాథులను నిమజ్జనం చేసేందుకు మున్సిపల్, రెవెన్యూ, పోలీసు సిబ్బంది నాగసాల చెరువులో ఏర్పాట్లను చేశారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసు అధికారులు పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు. నిమజ్జనానికి తరలిన గణనాథులకు నేతాజీ చౌరస్తాలో మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ, మాజీ మంత్రి లక్ష్మారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ పుష్పలత, కౌన్సిలర్లు, వివిధ పార్టీల నాయకులు తదితరులు స్వాగతం పలికారు.

**మహబూబ్‌నగర్ పోలీసుల పటిష్ట బందోబస్తు**

**- ట్రాఫిక్ అంతరాయం లేకుండా ప్రత్యేక చర్యలు**

**మహబూబ్ నగర్ బ్యూరో ఆగష్టు 05(జనం సాక్షి):**

మహబూబ్ నగర్ పట్టణంలో 280 మంది పోలీసు సిబ్బందిను బందోబస్తుకు ఏర్పాటు చేయగా, సీసీటీవీ కెమెరాలు ద్వారా నిమజ్జన ప్రదేశాల పరిస్థితులను పర్యవీక్షించారు. 20 మంది స్పెషల్ బ్రాంచ్ సిబ్బందిని మఫ్టీ లో ఉంచి ఎప్పటికప్పుడు అక్కడ జరుగుతున్న పరిస్థితులను అంచనా వేస్తూ అప్రమత్తం ఉన్నారు. చవితి వేడుకలు భాగంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో వినాయక నిమజ్జన ఉత్సవాలు ఘనంగా జరిగాయి. జిల్లా కేంద్రంలోని క్లాకటవర్ సెంటర్‌లో స్వాగతం వేదిక దగ్గర విశ్వ హిందూ పరిషత్ గణేశ్ ఉత్సవ్ సమితీ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం, ధ్వజారోహణ నిర్వహించారు. ఈ సందర్భంగా గణేశ్ ఉత్సవ్ సమితీ సావనీర్ పుస్తకావిష్కరణ కార్యక్రమం చేశారు. సాయంత్రం నుంచి స్వాగత వేదిక వద్ద నిమజ్జనానికి వచ్చిన గణనాథులకు హారతితో స్వాగతం పలికారు. నిమజ్జన కార్యక్రమం సంబరంగా వివిధ పాఠశాల ల విధ్యార్థులు, కళాకారులు కోలాటం, సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. చిన్నారు చేసిన భరత నాట్యం, కుచిపూడి, భక్తి గీతాలాపనలు, భజనలు అందరిని ఆకట్టుకున్నాయి.

# జై జై గణేశా.. బై బై గణేశా

**గ్రామాల్లో ఘనంగా గణేష్ నిమజ్జనం**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి)**

నారాయణపేట మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం గణేష్ నిమజ్జనం ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని కోటకొండ , జాజాపూర్, సింగారం,బోయినపల్లి గ్రామాల్లో గురువారం రాత్రి నిమజ్జన ఊరేగింపు ప్రారంభించి కోలాటాలు, అడుగుల భజనలు,నృత్యాలు చేస్తూ వైభవంగా నిర్వహించారు.

**పేటలో పోలీసు బృందాల తనిఖీలు**

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

నారాయణపేటలో శుక్రవారం గణేష్ నిమజ్జ నం సందర్భంగా డాగ్ స్కాడ్, బాంబ్ డిస్పోజల్ పోలీసు బృందాలు విస్తృతంగా తని ఖీలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదే శాల మేరకు. నారాయణపేట జిల్లా కేంద్రంలో బాంబు డిస్పో జల్ పోలీస్ బృందం, డాగ్ స్కార్డ్ పోలీసులు మండల పరిధిలో ఎలాంటి అవాంఛనీ య సంఘటనలు జరగకుం డా ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా గణేష్ మండపాల దగ్గర, ప్రార్థన మందిరాల వద్ద, గణేష్ విగ్రహాలు నిమ జ్జనం చేసే కొండ రెడ్డి పల్లి చెరువు వద్ద, ప్రధాన చౌరస్తా లలో తనిఖీలు నిర్వహించాడం జరిగిందనీ అని ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు.ఎక్కడైనా అనుమానాస్ప దంగా లేదా రెండు మూడు రోజులు ఒకే చోట వాహనాల నిలిపి ఉంచిన బ్యాగులు కనపడిన, ఎవరైనా అనుమా నాస్పదంగా సంచరించిన అట్టి సమాచారము సంబంధి త పోలీసులకు లేదా డయల్ 100 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్పీ తెలిపారు. నవరాత్రి ఉత్సవాలు, మిలాద్ ఉన్ నబి పండుగల సందర్భం గా ఎలాంటి అవాంఛనీ య సంఘటనలు జరగకుండా ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా తనిఖీలు నిర్వహిం చడం జరుగుతుంద ని ఎస్పీ తెలిపారు. ప్రజలంతా కులమ తాలకతీతంగా శాంతియుతంగా పండుగలు జరుపుకోనీ మతసామరస్యాన్ని చాటాల ని ఎస్పీ కోరారు.

**ఉత్సవాలతో గ్రామంలో ఐక్యత చాటాలి**

**- జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్**

**నారాయణపేట జిల్లా (జనం సాక్షి):**

ప్రజలంతా ఉత్సవాలతో కుల మతాల మధ్య భేదం లేకుండా ఐక్యత చాటాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. నారాయణపేట మండలం కోటకొండ గ్రామంలో శుక్రవారం గణేష్ నిమజ్జ నం మహోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ముఖ్య అతిథిగా పాల్గొని గణేష్ విగ్రహల వద్ద పూజా కార్యక్రమం నిర్వహించారు. అనం తరం ఎస్పీ మాట్లాడుతూ వినాయక ఉత్సవాలు కోటకొండ గ్రామంలో ఇంత పెద్ద మొత్తంలో జరుపడం చాలా సంతోషదాయకమైన విషయం అని తెలిపారు. ఆ విఘ్నేశ్వరుని కృపతో తము అనుకున్న పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని తమ అనుకున్న కోరికలు నెరవేరాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను తెలిపారు. ప్రజలంతా శాంతియుతంగా ఉత్సవాలు నిర్వహిం చుకోవాలని అన్నారు. గ్రామాలలో పండుగలు ఉత్సవాల సమయంలో చిన్న పెద్ద, ధనిక, బీద తేడా లేకుండా అందరూ సంతోషంగా కలిసిపోయి ఉత్సవాలు జరుపుకోవడం గొప్ప సంతోషాన్ని స్తుందని అన్నారు. అదే ఉత్సాహంతో గ్రామంలో ఐక్యమత్యంతో ఉండాలని తెలిపారు. అనం తరం గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు సన్మానం చేసి, మెమొంటోల్లు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐ శివ శంకర్, పేట రూరల్ ఎస్ ఐ రాముడు, విశ్వ హిందూ పరిషత్ ప్రచార ప్రముక్ పగడకుల బాలస్వామి, ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**గణేష్ ఉత్సవాలు హిందువుల ఐక్యతకు స్ఫూర్తి**

**- బీజేపీ ఉమ్మడి మండల అధ్యక్షులు నల్లే నర్సప్ప**

**కృష్ణ, సెప్టెంబర్ 5 (జనం సాక్షి):**

గణేష్ ఉత్సవాలు హిందువుల ఐక్యతకు స్ఫూర్తి ఇస్తాయని ఉమ్మడి మండల బిజెపి అధ్యక్షుడు నల్లే నరసప్ప అన్నారు. శుక్రవారం క్రిష్ణ మండలం ముడుమాల్ గ్రామంలో వినాయక నిమజ్జన కార్యక్ర మం లో పాల్గొన్న ఆయన మాట్లాడారు. మండల ప్రధాన కార్యదర్శులు దండు రాఘవేంద్ర, కరిమని తిమ్మ ప్ప, బూత్ అధ్యక్షులు దండు శ్రీనందు, ఖందొడ్డి జాంబప్ప, పోతుల నర్సిమా, కోమరి మల్లేష్, సీనియర్ నాయకులు శ్రీవివాస్ గౌడ్, రంగప్ప, దేవేంద్రప్ప, యువకులు, చిన్నారులు పాల్గొన్నారు.

**కమలుద్దీన్ పూర్ ఘన నాథ లడ్డు 2,50,116**

**ఖిల్లా ఘనపురం ,సెప్టెంబర్ ,5 (జనం సాక్షి) :** ఖిల్లా ఘనపురం మండల పరిధిలోని కమలుద్దీన్ పూర్ గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో తొమ్మిది రోజులుగా నిష్ఠ పూజలు అందుకుంటున్న గణనాధుని చేతులో ఉన్నా లడ్డు శుక్రవారం వేలం ను ఆలయ కమిటీ సభ్యుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు లడ్డు వేలంపాట హెూరా హెూరిగా సాగిన ఆ విఘ్నేశ్వరుడి మహా ప్రసాదాన్ని 2,50,116/ రూపాయలకు మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు మర్యాద రామకృష్ణారెడ్డి సొంతం చేసుకున్నారు.

**శ్రీ వీర శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం**

**నంగునూరు, సెప్టెంబర్5( జనం సాక్షి)**

నంగునూరు మండలం తిమ్మాయిపల్లి గ్రామంలో శ్రీ సిద్ధి వినాయక ఉత్సవాల్లో భాగంగా శ్రీ వీర శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేర్యాల రమాదేవి –రాజు సహకారంతో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వీర శివాజీ యూత్ అసోసియేషన్ కమిటీ మెంబర్స్, గ్రామస్తులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు**

**కొల్చారం :** తుక్కాపూర్ గ్రామంలో శివ గణేష్ యూత్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా చేశారు. గణపతి విగ్రహ దాత ఆరే పశుపతిరావు ని, అన్న ప్రసాద దాత టెక్మాల్ శివకుమార్‌ని ఘనంగా సత్కరించారు. అనంతరం జరిగిన లడ్డు వేలం పాటలో లడ్డును శివప్పగారి సతీష్ కుమార్ 21,000 కీ దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

**వెల్మకన్నలో రికార్డ్ స్థాయి లడ్డు వేలం పాట**

**కౌడిపల్లి సెప్టెంబర్ 5,(జనంసాక్షి)**

కౌడిపల్లి మండలం,వెల్మకన్న గ్రామంలోని కుమ్మరివాడలో బాల గణేష్ మండలి ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయకుని చేతిలో ఉన్న లడ్డుని మండలంలో అత్యధిక స్థాయిలో సర్పన రాములు సులోచన 111111 (ఒక లక్ష పదకొండువేల ఒకవంద పదకొండు రూపాయలకు) లడ్డుని వేలం పాటలో కొనుగోలు చేశారు. మాజీ సర్పంచ్ రాజేందర్, సత్య గ్రూప్ చైర్మన్ కుమ్మరి సతీష్ ప్రజాపతి,ల చేతుల మీదుగా లడ్డును రాములుకి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజేందర్, సత్యా గ్రూప్ చైర్మన్ సతీష్ ప్రజాపతి, నవీన్, అమీన్,జోగినాథ్, శ్రీనివాస్, విఠల్, మల్లేష్, కిషన్, వెంకట్ గ్రామస్తులు, మండలి నిర్వహులు తదితరులు పాల్గొన్నారు.

**చిన్న శంకరం పేట సెప్టెంబర్ 5 ( జనం సాక్షి)**

మండలంలోని గజ గట్లపల్లి మరియు వివిధ గ్రామాల్లో గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించి విగ్రహాలను గ్రామాల్లోని ప్రధాన కూడళ్లలో భక్తి పాటలతో భజనలతో ఊరేగించి గణేష్ యూత్ సభ్యులు అందరూ కలిసి చెరువులలో నిమజ్జనం చేశారు.











**ఘనంగా హనుమాన్ యూత్ వినాయక నిమజ్జనం**

**కౌడిపల్లి సెప్టెంబర్ 5,(జనంసాక్షి)**

మండల కేంద్రమైన కౌడిపల్లి లో శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక నిమర్జనం శోభయాత్ర ఘనంగా నిర్వహించారు. వినాయక మండపం వద్ద ప్రతిరోజు రాత్రి భజన చేసిన భజనమండలి సభ్యులు వద్ల దశరథ, బ్రహ్మచారి, జగన్, సత్యం, జోగయ్య, శ్రీనివాస్, మంగలి లింగం, కృష్ణ తదితరులను ఘనంగా సన్మానించారు. రూ26,501 లడ్డు వేలం.. వినాయక మండపం వద్ద నవరాత్రులు పూజ చేసిన మహా లడ్డును వెలంపాట నిర్వహించగా ధర్మసాగర్ తాండాకు చెందిన పృథ్వీ రూ 26,501 వేలం పాటలో తీసుకున్నారు. నిర్వాహకులు శివమణి మహేష్ గణేష్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.



**గణేష్ నిమజ్జనంను అర్ధరాత్రి పరిశీలించిన జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు**

**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 5 (జనం సాక్షి)**

గణేష్ నవరాత్రుల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా గణేష్ శోభా యాత్రలను ప్రశాంతంగా నిర్వహించుకొని, నిమజ్జనాలు జరిపేందుకు అన్ని శాఖల సమన్వయంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీస్ యంత్రాంగం అన్ని రకాల ముందస్తు భద్రత చర్యలను తీసుకుందని జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు అన్నారు. నిమజ్జ నాలు భారీ సంఖ్యలో జరిగే అవకాశం గల బీచుపల్లి, నది అగ్రహారం ప్రాంతాలను జిల్లా ఎస్పీ పరిశీలించారు. అనంతరం అయా శాఖల అధికారుల సమన్వయంతో గణేష్ నిమజ్జనం ఎలాంటి ఇబ్బందులు ఆటంకాలు లేకుండా శాంతియుతంగా జరిగేలా చూడాలని అలంపూర్ సి. ఐ కి ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో డి. ఎస్పీ వై. మొగిలయ్య, ఆలంపూర్ సిఐ రవి బాబు, గద్వాల సిఐ టి. శ్రీను, గద్వాల రూరల్ ఎస్సై సి.ఎహ్. శ్రీకాంత్, గద్వాల టౌన్ ఎస్సై కళ్యాణ్, ఇటిక్యాల ఎస్సై రవికుమార్, ఫైర్ సిబ్బంది,గజ ఈత గాళ్ళు, సిబ్బంది పాల్గొన్నారు.















## పీఎం చిత్రపటానికి పాలాభిషేకం

**పాపన్నపేట, సెప్టెంబర్ 5 (జనంసాక్షి):** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ జిఎస్టీ స్లాబ్ తగ్గించిన నేపథ్యంలో పీఎం నరేంద్ర మోదీ చిత్రపటానికి భాజపా శ్రేణులు శుక్రవారం పాపన్నపేటలో క్షీరాభిషేకం చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు వడ్ల సంతోష్,జిల్లా నాయకులు బికొండ.రాములు,మండల ప్రధాన కార్యదర్శి గొల్ల భూషణం,లక్ష్మణరావు, ఉపాధ్యక్షులు భాగేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు డికె.స్నిగ్ధారెడ్డి ఆర్థికసాయం



**మల్దకల్ సెప్టెంబర్ 5 (జనంసాక్షి) :** మండల పరిధిలోని తాటికుంట గ్రామానికి చెందిన రాముడు,సంధ్య దంపతులు తాటికుంట రిజర్వాయర్లో చేపలు వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందగా శుక్రవారం చిన్నారులను పరామర్శించి బిజెపి జిల్లా నాయకురాలుడికె.స్నిగ్ధారెడ్డి తన వంతు5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.భవిష్యత్తులో కూడా అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు,బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు మిర్జాపురం వెంకటేశ్వర్ రెడ్డి,మల్దకల్ మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి,బిజెపి నాయకులు పాల్వాయి రాముడు,కిషోర్ తదితరులు ఉన్నారు.

## ప్లీజ్ ఎంప్టీ యువర్ మైండ్ పుస్తక రచయిత జంగిలి విద్యాసాగర్ జన్మదిన వేడుకలు



**వెల్దండ సెప్టెంబర్ 05 (జనంసాక్షి) :** వెల్దండ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల యువ నాయకులు జంగిలి ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచన విధానం, బుద్ధుని విధానం, పెరియార్ విధానం, పూలే విధానం, అడుగుజాడల్లో నడుస్తున్నటువంటి కెమిస్ట్రీ లెక్చరర్, ప్లీజ్ ఎంప్టీ యువర్ మైండ్ పుస్తక రచయిత జంగిలి విద్యాసాగర్ లీ జన్మదిన సందర్భంగా శాలువా కప్పి కేక్ కట్ చేసి తినిపించి ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జంగిలి విద్యాసాగర్ రచించిన "ప్లీజ్ ఎంప్టీ యువర్ మైండ్" అనే బుక్కును అందజేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ యువ నాయకులు రవికుమార్, ఎల్ఐసి శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్, ప్రభాకర్, రాజు, సంజీవ, ఆనంద్, పాల్గొన్నారు.

## బాలుడు కనపడటం లేదని ఫిర్యాదు

**ఉర్కొండ సెప్టెంబర్ 5 (జనం సాక్షి)**



పాఠశాల నుండి అనారోగ్య రీత్యా ఇంటికి తీసుకెళ్లిన బాలుడిని తిరిగి పాఠశాలకు తీసుకొచ్చే క్రమంలో పారిపోయి కనిపించకుండా పోయిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై కృష్ణదేవ తెలిపిన ప్రకారం మండలంలోని గుడిగాని పల్లి గ్రామానికీ చెందిన దాసరి కృష్ణయ్య వృత్తి ఆర్టిసి డ్రైవర్ అతని కుమారుడు అరుణ్ కుమార్ (14) మండల కేంద్రంలోని బలరామయ్య స్కూల్లో 10వ తరగతి చదువుతున్నాడు. అరుణ్ కుమార్ అనారోగ్యానికి గురి కావడంతో పాఠశాల యజమాన్యం తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వగా తండ్రి కృష్ణయ్య ఇంటికి తీసుకెళ్లి ఆరోగ్యం బాగా అయిన తర్వాత సెప్టెంబర్ 2 తేదీన స్కూల్ కి బైకుపై తీసుకువచ్చే క్రమంలో బైకు ఎక్కకుండా పారిపోవడం జరిగింది. రెండు మూడు రోజుల నుండి వెతికిన బాలుని ఆచూకీ దొరకపోవడంతో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. బాలుడు పారిపోయినప్పుడు తెల్లని చొక్కా నల్లని ప్యాంటు ధరించడం జరిగింది. ఎవరికైనా బాలుని ఆచూకీ తెలిసినచో స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వగలరని ఎస్సై కృష్ణ దేవా తెలియజేశారు.

# గణనాథునికి ఘనంగా వీడ్కోలు











**వెల్దండ సెప్టెంబర్ 05 (జనంసాక్షి) :** నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం లోని వెల్దండ మండల కేంద్రంలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి భక్త బృందం ఏర్పాటుచేసిన మండపంలోని నవరాత్రులు పూజలు చేసి శుక్రవారం ఘనంగా బాయ్ బాయ్ గణేష్ అంటూ వీడ్కోలు పలికారు. చేదురుపల్లి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్మించినటువంటి వినాయక భక్తి బృందం శుక్రవారం వినాయకుని నిమజ్జనం ఘనంగా వీడ్కోలు పలికారు. భక్తులందరూ కోలాటాలు, బతుకమ్మలు, డిజె డాన్స్ లతో ఊరేగింపుగా బయలుదేరి గంగమ్మ ఒడిలోకి పంపియడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి జ్యోతి నిరంజన్, మాజీ ఉప సర్పంచ్ నిరంజన్, మాజీ వార్డ్ మెంబర్ యాదగిరి, చంద్రమౌళి, మండల బిఆర్ఎస్ యువ నాయకులు ఆనంద్ కుమార్, రవికుమార్, ఎల్ఐసి శ్రీను, రాజు సంజీవ, కమిటీ సభ్యులు భరత్, దీపక్, పవన్, బాలకృష్ణ, అంజి, వంశీ, బన్నీ, కృష్ణయ్య, వెంకటయ్య, అశోక్ భక్తులు పాల్గొన్నారు.

### వినాయక నిమజ్జనంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు

**సదాశివాపేట, సెప్టెంబర్ 05 (జనం సాక్షి)**

సదాశివపేట పట్టణంలోని గురునగర్ కాలనీలో పి.ఎం.అర్ గణేష్ ఉత్సవ కమిటీ వారు నిర్వహించిన గణేష్ నిమజ్జన కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు తన కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. తదుపరి అన్నప్రసాద వితరణ నిర్వహించారు. గణనాథుని పురవీధులగుండా డబ్బు సప్పులతో, కోలాటాలతో ఊరేగింపు నిర్వహించి ఊబచెరువు వినాయక సాగర్ వద్ద తమ వినాయకున్ని నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ శనివారం జరిగేటటువంటి పెద్ద వినాయకుల నిమజ్జన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో తొందరగా నిర్వహించాలని, వినాయక మండపందారులు తమ తమ వినాయకులను తొందరగా గాంధీ చౌక్ వద్దకు తీసుకురావాలని పత్రికాముఖంగా తెలియజేశారు. కాలనీవాసులు గంట శివన్న, చింటూ, యాదన్న, కనిగిరి శంకర్ గౌడ్, మిత్రులు నర్సింలు, విష్ణు, శ్రీను, సూరి, యాదగిరి, తాలేల్మ రాము, రాగం అనిల్, గుణాకర్, ప్రవీణ్, ఆనంద్, అఖిల్, మనోజ్, పి. ప్రవీణ్, బిట్టు యాదవ్, పరమేశ్ పాల్గొన్నారు.

### వినాయక నిమర్జనంలో నిమగ్నమైన భక్తులు ప్రాధాన్యత సంతరించుకున్న లడ్డూ వేలం పాటలు

**చేర్యాల సెప్టెంబర్ 05 (జనంసాక్షి) :** శోభాయాత్రలతో గణపయ్య గంగమ్మ ఒడికి చేరుతున్నారు. పల్లెలు, పట్టణాలో ఎక్కడ చూసినా గణపయ్య నిమర్జనాలతో హోరెత్తుతోంది. ఇక నిమజ్జనాలతో పాటుగా గణపయ్య లడ్డూ వేలం పాటలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. అయితే ఈ లడ్డూ వేలం పాటలో పాల్గొన్న ఫోటో గ్రాఫర్ అల్లం రవికుమార్ రూ. 31116 కు పట్టణంలోని కేపీఆర్ కాలనీలో నెలకొల్పిన స్వామి వారి లడ్డూని దక్కించుకున్నారు. మరికొన్ని చోట్ల గణపయ్య లడ్డూ వేళల్లో ధర పలుకుతుంది. పోటీ పడి మరీ గణపయ్య లడ్డూని దక్కించుకుంటున్నారు. అయితే పల్లెల్లో కూడా గణపయ్య లడ్డూ కోసం గట్టిగానే వేలం పాటలు జరుగుతున్నాయి. శుక్రవారం గణపయ్య నిమజ్జనం కార్యక్రమం సందర్భంగా పట్టణంతోపాటు గ్రామాలలో ఒగ్గు కళాకారుల డోలు వాయిద్యాలు, విన్యాసాలు చేస్తూ శివాసత్తుల బోనాలతో గణపయ్యను ఊరేగిస్తూ నిమర్జనం ఘనంగా నిర్వహించారు.

### గణేశుడి కృప కటాక్షాలతో ఏటా లడ్డూ కొనుగోలు
### - బిఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ మంగలపర్తి సందీప్

**కౌడిపల్లి సెప్టెంబర్ 5,(జనంసాక్షి)**

నవరాత్రులు పూజలు అందుకున్న లడ్డుని దక్కించుకోవడం నా అదృష్టంగా భావిస్తున్న బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు మంగల్ పర్తి సందీప్, మండల కేంద్రమైన కౌడిపల్లి లో హరిద్ర యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక మండపం యూత్ సభ్యులు విగ్నేశ్వరుడికి నవరాత్రులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేసి శుక్రవారం రోజు నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి, హాజరయ్యారు. యూత్ సభ్యులు 9వ రోజు శుక్రవారం చివరి రోజు స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం లడ్డు వేలంపాట కార్యక్రమం నిర్వహించారు. వేలంపాట పోటాపోటీగా సాగింది. లడ్డు వేలంలో అత్యధికంగా 29999( ఇరవై తొమ్మిది వేల తొమ్మిది వందల టోంబయి తొమ్మిది ) రూపాయలకు మంగల్పర్తి సందీప్ దక్కించుకున్నారు. ఈ సందర్భంగా సందీప్ మాట్లాడుతూ... నిత్యం దైవాన్ని స్మరిస్తూ మనము పని మొదలు పెడితే ఆ పనిలో మనం విజయం సాధించడమే కాకుండా మనం వేసే ప్రతి అడుగుకి దైవం తోడవుతుందని అన్నారు. మా కుటుంబ సభ్యుల కష్టార్జితంలో ప్రతి ఏటా పావుల శాతం దైవచింతనకే ఖర్చు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్ రెడ్డి, చిన్నంరెడ్డి, మాటూరి శాఖయ్యా, చంద్రం కృష్ణ గౌడ్, శ్రీనివాస్ గుప్తా, లక్ష్మణ్ యాదవ్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

